keratam.in www.digital.keratam.in

# కెరటం

డిజిటల్ విప్లవం

శుక్రవారం 03, ఫిబ్రవరి 2023 తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ గుర్తింపు పొందిన మీడియా సంస్థ

## సీఎం కేసీఆర్‌ను కలిసిన మంత్రి పువ్వాడ అజయ్ కుమార్

2 లో





### పినపాక నియోజకవర్గంలో

## పొంగులేటి పర్యటన

- చిరుమళ్ళలోని సమ్మక్క-సారక్క దేవాలయంలో ప్రత్యేక పూజలు
- ఆలయ అభివృద్ధికి రూ.లక్ష విరాళం

(పినపాక-కెరటం న్యూస్) :

ఖమ్మం మాజీ పార్లమెంటు సభ్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని పినపాక నియోజకవర్గంలో గురువారం పర్యటించారు. పర్యటనలో భాగంగా కరకగూడెం మండలం చిరుమళ్ళలో జరుగుతున్న సమ్మక్క-సారక్క మినీ మేడారం జాతరలో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆలయ మర్యాదలతో నిర్వాహకులు పొంగులేటిని ఘనంగా సత్కరించారు. ఆలయాభివృద్ధి నిమిత్తం రూ. లక్షను కమిటీ సభ్యులకు విరాళంగా అందజేశారు. అనంతరం కరకగూడెం మండలంలోని సమత్ బటుపల్లి, పినపాక మండలం మిగతా 2లో..

### షెడ్యూల్ మేరకు కంటి వెలుగు

## శిబిరాలు నిర్వహించాలి

### వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టర్ వీపీ.గౌతమ్



(ఖమ్మం-కెరటం న్యూస్):

షెడ్యూల్ మేరకు కంటి వెలుగు శిబిరాలు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. గురువారం కలెక్టర్ ఐడిఓసిలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి వైద్యాధికారులు, పంచాయతీ రాజ్ ఇంజనీర్లు, ఎంపిడిఓలు, తహశీల్దార్లతో కంటి వెలుగు, సబ్ సెంటర్ భవనాల నిర్మాణం, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల మరమ్మత్తులు తదితర అంశాలపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జిల్లాలో జనవరి 18న కంటి వెలుగు కార్యక్రమం ప్రారంభించినట్లు, 55 బృందాలను ఏర్పాటు చేసి, శిబిరాలు నిర్వహించి కంటి పరీక్షలు చేపడుతున్నట్లు తెలిపారు. జిల్లాలో బుధవారం నాటికి 69,724 మందికి పరీక్షలు నిర్వహించినట్లు, 19,043 మందికి రీడింగ్ కళ్ళద్దాలు, 12,102 మందికి ప్రిస్కిప్షన్ కళ్ళద్దాలు ఆర్డర్ చేసినట్లు తెలిపారు. శిబిరాలకు వచ్చిన ప్రజలకు పరీక్షల విషయమై అవగాహన కల్పించాలని, కంటి చూపుకు జాగ్రత్తల గురించి చైతన్యపరచాలని ఆయన అన్నారు. 47 సబ్ సెంటర్లకు భవనాలు మిగతా 2లో..

### అదానీ వ్యవహారంపై జేపీసీ లేదా సీజేఐతో సమగ్ర

## విచారణ జరిపించాలి

- పార్లమెంట్‌లో చర్చించాల్సిందే
- కావాలనే కేంద్రం తప్పించుకుంటోంది
- లోతుగా దాగి ఉన్న అంశాలు ఏంటో ప్రజలకు తెలియాలి
- ఎల్ఐసి, బ్యాంకింగ్‌లో ప్రజల, పేదల డబ్బుంది
- బిఆర్ఎస్ పార్లమెంట్, లోక్ సభ పక్ష నాయకులు కేశవరావు, నామ నాగేశ్వరరావు డిమాండ్

(న్యూఢిల్లీ/హైదరాబాద్/ఖమ్మం-కెరటం న్యూస్)

అదానీ వ్యవహారంపైన, హిండెన్ బర్గ్ నివేదికపైనా తక్షణమే పార్లమెంట్‌లో చర్చ జరిపి, జాయింట్ పార్లమెంటరీ కమిటీ (జేపీసీ) లేదా సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తితో సమగ్ర విచారణ జరిపించాలని బీఆర్ఎస్ పార్లమెంటరీ (రాజ్యసభ) నాయకుడు కే.కేశవరావు, లోక్ సభాపక్ష నేత, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు,పార్టీ ఎంపీలు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ మిగతా 2లో..






5 లో

### ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ సిఫార్సుతో మంజూరైన

## సీఎంసహాయ నిధి చెక్కుల పంపిణీ

## షెడ్యూల్ మేరకు కంటి వెలుగు

# శిబిరాలు నిర్వహించాలి

### వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టర్ వీపీ.గౌతమ్

(మొదటిపేజీ తరువాయి..)




మంజూరు అయినట్లు, వెంటనే స్థల గుర్తింపు చేయాలని, టెండర్ల ప్రక్రియ పూర్తి చేసి, రెండు వారాల్లోగా పనులు గ్రౌండింగ్ చేయాలని ఆయన తెలిపారు. మే మాసం లోగా నిర్మాణాలు పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆయన అన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల మరమ్మత్తుల్లో వేగం పెంచాలని, నెలాఖరుకు మరమ్మత్తులు పూర్తయ్యేలా చూడాలని ఆయన తెలిపారు. వైద్యాధికారులు వీటి విషయమై పర్యవేక్షణ చేయాలన్నారు. ఏఎన్ఎం లు వారు పనిచేయు ఆసుపత్రి పరిధిలోనే నివాసముండాలని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో 328 ఏఎన్ఎం లు ఉండగా, 109 మంది వారి కార్యపరిధిలో, 108 మంది కార్యస్థలం మండల పరిధిలో ఉంటున్నట్లు, మిగతా వారు ఇతర ప్రదేశాల నుండి వచ్చి విధులు నిర్వహణ చేస్తున్నట్లు ఆయన అన్నారు. వారం లోగా ప్రతి ఏఎన్ఎం వారి కార్యస్థలి లోనే ఉండాలని, లేనిచో చర్యలు తప్పవని ఆయన తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా వైద్య, ఆరోగ్య అధికారిణి డా. బి. మాలతి, పీఆర్ ఇఇ లు కెవికె. శ్రీనివాస్, చంద్రమౌళి, ప్రోగ్రామ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



### పినపాక నియోజకవర్గంలో

# పొంగులేటి పర్యటన

(మొదటిపేజీ తరువాయి..)



సీతంపేట, అశ్వాపురం మండలం మొండికుంట, ఆనందాపురం, బూర్గం పహాడ్ మండలం నాగినేని ప్రోలు రెడ్డి పాలెం, సారపాక, బూర్గంపహాడ్, సోం పల్లి గ్రామాల్లోనూ పొంగులేటి పర్యటిం చారు. పలు కుటుంబాలను పరామర్శిం చి ఆర్థిక సాయాలను అందజేశారు. పలు శుభకార్యాల్లోనూ పొంగులేటి పాల్గొన్నా రు. ఈ పర్యటనలో పొంగులేటి వెంట భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పరిషత్ ఛైర్మన్ కోరం కనకయ్య, పినపాక మాజీ ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, డీసీసీబీ డైరెక్టర్ తుళ్లూరి బ్రహ్మయ్య తదితరులు ఉన్నారు.

## రావెళ్ల ఆశయ సాధనకు ఉద్యమించాలి

### సిపిఐ(ఎం) మండల కార్యదర్శి కె.వి రామిరెడ్డి పిలుపు

(నేలకొండపల్లి-కెరటం న్యూస్) :

సిపిఐ(ఎం) సీనియర్ నాయకులు, వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు అమరజీవి రావెళ్ల సత్యనారాయణ ఆశయ సాధనకు ప్రతి కార్యకర్త ఉద్యమించాలని సిపిఐ(ఎం) మండల కార్యదర్శి కె.వి.రామిరెడ్డి పిలుపునిచ్చారు. బుధవారం స్థానిక రావెళ్ళ భవనంలో రావెళ్ల సత్యనారాయణ 38వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. తొలుత ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం కె.వి చారి అధ్యక్షతన జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ పీడిత ప్రజల పక్షాన నిరంతరం అలుపెరుగని పోరాటం చేసిన రావెళ్ల సత్యనారాయణ ఉద్యమస్ఫూర్తి నేటితరానికి ఆదర్శనీయమన్నారు. తన ఇంటినే ఉద్యమ కేంద్రంగా మార్చి పేదల సమస్యల పరిష్కారానికి అహర్నిశలు కృషి చేశారని కొనియాడారు. నేడు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా సమస్యలను విస్మరించాయని విమర్శించారు. పేద ప్రజల బ్రతుకుతెరువుకు ఎంతో కొంత ఉపాధిగా ఉపయోగపడుతున్న ఉపాధి హామీ పథకానికి కేంద్ర బడ్జెట్ లో నిధులు తగ్గించడం దారుణం అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఏసిడి పేరుతో సామాన్య ప్రజానీకం నుండి అధిక విద్యుత్ ఛార్జీలను వసూలు చేయడం అన్యాయమన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై రానున్న కాలంలో ప్రజలను పెద్ద ఎత్తున సమీకరించి ఉద్యమించడమే రావెళ్ళ సత్యనారాయణకు ఇచ్చే ఘనమైన నివాళి అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా నాయకులు గుడవర్తి నాగేశ్వరరావు, ఏటుకూరి రామారావు, మారుతి కొండలరావు, బండి రామమూర్తి, మందడపు మురళీకృష్ణ, వల్లంచెట్ల భాస్కరరావు, శేషుబాబు, సామల మల్లికార్జునరావు తదితరులు పాల్గొన్నారు.

## కళాతపస్వి కె.విశ్వనాథ్ మృతి పట్ల మంత్రి పువ్వాడ నివాళి..

(ఖమ్మం-కెరటం న్యూస్) :

ప్రముఖ సినీదర్శకుడు, కళాతపస్వి కె.విశ్వ నాథ్ మరణం పట్ల రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ గారు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. తెలుగు సినీదర్శకుల్లో విశ్వనా థ్ అగ్రగణ్యుడని మంత్రి పువ్వాడ కొనియా డారు. తెలుగు సంస్కృతికి, భారతీయ కళలకు తన సినిమాల ద్వారా గొప్ప గుర్తింపును తీసు కువచ్చారన్నారు. ఆయన దర్శకత్వంలో వచ్చిన సినిమాలు, సినీ సాహిత్యానికి, సంప్రదాయ సంగీతానికి, కళలకు.. ముఖ్యంగా తెలుగు చలనచిత్ర రంగానికి ఎనలేని కీర్తి ప్రతిష్టలను తీసకువచ్చారన్నారు. సామాజిక అంశాలను ఇతివృత్తంగా తీసుకుని ఆయన చేసిన సినిమాలు గొప్ప మార్పునకు దారితీశాయని, విశ్వనాథ్ గారి మహాభినిష్క్రమనం తెలుగు సినీరంగానికి తీరని లోటని వారు అన్నారు. విశ్వనాథ్ గారి ఆత్మకు శాంతి చేకూరాలని, వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు.

## అదానీ వ్యవహారంపై జేపీసీ లేదా సీజేఐతో సమగ్ర

# విచారణ జరిపించాలి

(మొదటిపేజీ తరువాయి..)

చేశారు. న్యూఢిల్లీలో గురువారం వారు విలేకరులతో మాట్లాడారు. ఈ ఆర్థిక అంశంపై పార్లమెంట్ ఉభయ సభల్లో చర్చ జరపాలని వాయిదా తీర్మానం నోటీస్ ఇస్తే సభ ఆర్డర్లో లేదనే కారణంతో సభను వాయిదా వేసి, వెనక్కి పోవడం బాధాకరమని పేర్కొన్నారు. యావత్ ప్రతిపక్ష సభ్యులంతా ఈ అంశంపై చర్చ జరపాలని పట్టుబడుతున్నా కేంద్రం కావాలనే పార్లమెంట్లో చర్చ జరపకుండా వెనక్కిపోతుంద ని అన్నారు. ఎప్పుడైనా ఏ సమస్యపైనా అయి నా పార్లమెంట్లో చర్చించొచ్చు అన్న కేంద్రం ఎంతో ముఖ్యమైన ఈ సమస్యపై ఎందుకు చర్చ జరపకుండా తప్పించు కుంటుందని ప్రశ్నించారు. ఈ అంశంపై ప్రతిపక్ష సభ్యులు చర్చకు పట్టుబడుతున్నా ఎందుకు కేంద్రం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తుందని నామ ధ్వజమెత్తారు. పార్లమెంట్ బడ్జెట్ సెషన్లోనే ఈ అంశంపై చర్చించాలని నోటీస్ ఇచ్చామని, కానీ స్పీకర్ పట్టించుకోకుండా సభను వాయిదా వేయడం ఏమిటనీ ప్రశ్నించారు. ఎల్ఐసీ, ఇత ర బ్యాంకుల్లో పెద్ద ఎత్తున పెట్టుబడులు తో పాటు ప్రజలు, పేదలు జీవితాంతం కష్టపడి సంపాదించుకున్న డబ్బును పిల్లల పెళ్ళిళ్లకు, విద్య, ఇతర అవసరాల కోసం దాచుకున్నారని, ఇవాళ వారి పరిస్థితి అగమ్యగోచరంగా తయా రైందన్నారు. అందుకే ఈ ఆర్థిక అంశంపై చర్చించాలని కోరుతున్నా కేంద్రం ముందుకు రావడం లేదన్నారు. ఈ అంశం దేశ ప్రజలతో ముడిపడి ఉ న్నందున సత్వరమే పార్లమెంట్లో చర్చించాల్సిన అవసరం ఉందని కేశవరావు, నామ స్పష్టంచేశారు. ఈ సమస్యకు సంబంధిం చి లోతుగా దాగి ఉన్న అంశాలు ప్రజలకు తెలియాల్సిన అవసరం ఉందన్నారు. ఈ అంశంపై విదేశాల్లో సైతం చర్చ జరుపుతుంటే భారత్ ప్రభుత్వం ఎందుకు చర్చకు వెనకడుగు వేస్తుందో అర్థంకావడం లేదని పేర్కొన్నారు. పేద ప్రజల జీవితాలతో ముడిపడి ఉన్న అంశం కనుక వెంటనే పార్లమెంట్లో చర్చించాలని పట్టుబట్టామని చెప్పారు. కానీ కేంద్రం ఇవేవి పట్టించుకోకుం డా తప్పించుకుంటుందని అన్నారు. అదానీ స్టాక్స్ వివాదం కావడంతో ఎల్ఐసి, బ్యాంకిం గ్ రంగంలో పెట్టుబడులు పెట్టిన వారు, డబ్బు దాచుకున్న పేద ప్రజల్లో అభద్రతా భావం నెలకొని, ఆందోళన చెందుతున్నందున పార్లమెంట్లో ఈ అంశంపై పూర్తి స్థాయిలో చర్చ జరపాల్సిన అవసరం ఉందని పేర్కొన్నా రు. ప్రశ్నోత్తరాలను పక్కకు పెట్టి, అదానీ అంశంపై ముఖ్యాంశంగా చర్చించాలని ప్రతి పక్షాలు పట్టుబడుతున్నా కేంద్రానికి పట్టడడం లేదని కేశవరావు, నామ పేర్కొన్నారు. సమావేశంలో బీఆర్ఎస్ ఎంపిలు పాల్గొన్నారు.

## సీఎం కేసీఆర్‌ను కలిసిన

# మంత్రి పువ్వాడ అజయ్ కుమార్

(హైదరాబాద్ బ్యూరో-కెరటం న్యూస్) :

మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ సోదరుడు కి.శే. పువ్వాడ ఉదయ్ కుమార్ కుమారుడు పువ్వాడ నరేన్ వివాహ రిసెప్షన్ ఈ నెల 10వ తేదీన ఖమ్మంలో జరగనున్న నేపథ్యంలో హాజరై దీవెనలు అందించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి,బిఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్ రావుని రాష్ట్ర రవాణాశాఖ మంత్రి శ్రీ పువ్వాడ అజయ్ కుమార్ కోరారు. ఈ సందర్భంగా గురువారం ప్రగతి భవన్ లో మర్యాదపూర్వకంగా కలిసి వివాహ ఆహ్వాన పత్రికను అందజేసి సాదరంగా ఆహ్వానించారు.

# రాష్ట్ర మంత్రుల దృష్టికి మధిర కళాశాల అభివృద్ధి విషయం తీసుకెళ్లి నిధుల మంజూరుకు కృషి చేస్తా



## మధిర లోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ను పరిశీలించిన జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజు

**వనం నాగయ్య, కెరటం న్యూస్**

మధిర లోని ప్రభుత్వం జూనియర్ కళాశాల కు పూర్వ వైభవం తీసుకువచ్చేందుకు కృషి చేస్తానని జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజు పేర్కొన్నారు గురువారం నాడు మధిర ప్రభుత్వ జూనియర్ కళాశాల కు వెళ్లిన జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజు కళాశాల ఆవరణలో మొత్తం కలియ తిరిగి తరగతి గదులను అలానే విద్యార్థులకు కల్పించే మౌలిక సదుపాయాలను ఆయన పరిశీలించారు అనంతరం కళాశాల ప్రిన్సిపాల్ మరియు సిబ్బంది తో మాట్లాడి అభివృద్ధి కోసం చేపట్టాల్సిన పనులను అడిగి తెలుసుకున్నారు త్వరలోనే కళాశాల అభివృద్ధి విషయం రాష్ట్ర మంత్రుల దృష్టికి తీసుకెళ్లి నిధులు మంజూరు అయ్యేలా కృషి చేస్తానని తెలిపారు ప్రత్యేక ప్రణాళిక తో అభివృద్ధి కార్యక్రమాలు చేసుకుందామని తెలిపారు కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.



# పలు కుటుంబాలను పరామర్శించిన జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు



**వనం నాగయ్య, కెరటం న్యూస్**

మొదటిగా మధిర 15వ వార్డ్ లో గడ్డం శేషబాబు గారు ఇటీవల మరణించడంతో వారి కుటుంబాన్ని పరామర్శించారు. ఆనంతరం మడుపల్లి గ్రామం లో ఇటీవల మరణించినటువంటి వేల్పుల చిట్టెమ్మ గారు ఇటీవల మరణించడంతో వారి కుటుంబాన్ని పరామర్శించారు.



అనంతరం పడిగల సాంబయ్య ఇటీవల మరణించడంతో వారి కుటుంబాన్ని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో వివిధ హెూదాల్లో ఉన్న ప్రజాప్రతినిధులు టిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు హాజరైనారు.

# సీఏంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

## మండలంలో పలు కార్యక్రమాల్లో పాల్గొన్న నగర కాంగ్రెస్ అధ్యక్షులు జావేద్





**రఘునాథ పాలెం, కెరటం న్యూస్**

సీఎల్పీనేత భట్టి విక్రమార్క సిఫారసు మేరకు మంజూరైన 81 వేల రూపాయల సీఏంఆర్ఎఫ్ చెక్కులను గురువారం నగర కాంగ్రెస్ కార్యాలయం రఘునాథపాలెంలో నగర కాంగ్రెస్ అధ్యక్షులు మహమ్మద్ జావేద్ లబ్ధిదారులకు పంపిణీ చేశారు. 16వ డివిజన్ కొత్తూరు కు చెందిన బాబురావు కి 30వేల రూపాయలు, టేకులపల్లి కేసీఆర్ టవర్ కి చెందిన ఉమకి 10వేల రూపాయలు, 8వ డివిజన్ వైఎస్సార్ కాలనీకి చెందిన ప్రశాంతి కి 14వేల రూపాయలను వేపకుంట్ల కు చెందిన అజ్మీరా కౌసల్య కి 27వేల రూపాయల చెక్కులను పంపిణి చేశారు. అనంతరం బల్లేపల్లి లో కాంగ్రెస్ నాయకులు అలిస్యం సూరయ్య నూతన గృహప్రవేశానికి హాజరయ్యారు.పోలీస్ ఈవెంట్స్ లో లాంగ్ జంప్ లో కాలు విరిగి చికిత్స పొందుతున్న అంగోతు నరసింహారావు ను తన స్వగృహంలో వేపకుంట్ల గ్రామం లో పరామర్శించారు. బలపేటలో 8వ డివిజన్ కు చెందిన కోట మురళి కృష్ణ పరిమళ కుమార్తెల ఓనిల వేడుకలో పాల్గొని చిన్నారులను ఆశీర్వదించారు ఈ కార్యక్రమంలో 2 వ డివిజన్ కార్పొరేటర్ మలిదు వెంకటేశ్వర్లు, 8 వ డివిజన్ కార్పొరేటర్ లాకవత్ సైదులు, ఖమ్మం నియోజక వర్గ సోషల్ మీడియా కో ఆర్డినేటర్ ఏలురి రవికుమార్, బాలాజీ గారు, సుబ్బారెడ్డి, వేపకుంట్ల మాజీ సర్పంచ్ రేమల్లే రమేష్ గారు,భూక్యా వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ బిల్డింగ్‌పై.. చర్యలు తీసుకోండి



**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్**

ఖమ్మం నడిబొడ్డున కార్పొరేషన్ నిబంధనలకు విరుద్ధంగా భారీ బిల్డింగ్ నిర్మాణాలు జరుగుతున్న వాటిపై అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ కార్పొరేషన్ డిప్యూటీ కమిషనర్ మల్లేశ్వరి కు గురువారం సీ పార్టీ టూ టౌన్ కమిటీ ఆధ్వర్యంలో మెమొరాండం సమర్పించారు. ఈ సందర్భంగా పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు వై విక్రమ్ మాట్లాడుతూ నూతన బస్టాండ్ ఎదురుగా బై పాస్ రోడ్ డీసీసీబీ బ్యాంకు పక్కనే భారీ బహుళ అంతస్తుల భవనం కార్పొరేషన్ నిబంధనలకు విరుద్ధంగా కట్టారని ఆరోపించారు. కనీస నిబంధనలకు పాటించకుండా సెట్ బ్యాక్ లేకుండా బిల్డింగ్ కడుతున్నా అధికారులు చోద్యం చూస్తున్నారు అని విమర్శించారు. చివరికి బిల్డింగ్ మెట్లు రోడ్ కాల్వ మీదకి వచ్చి ట్రాఫిక్ కు ఇబ్బంది గా మారింది అని ఆరోపించారు. నూతన కార్పొరేషన్ కార్యాలయానికి కూతవేటు దూరంలో అక్రమ బిల్డింగ్‌లు నిర్మాణం జరుగుతుంటే అధికారులు పట్టించుకోవడం లేదు అని ఆరోపించారు. ఇటువంటి కట్టాడాలు వల్ల ట్రాఫిక్ కు ఇబ్బంది గా మారి ప్రమాదాలు కూడా జరిగే అవకాశాలు ఉన్నాయి అని తెలిపారు. తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు . ఈ కార్యక్రమంలో టూ టౌన్ కార్యదర్శి బోడపట్ల సుదర్శన్, నాయకులు నర్రా రమేష్, ఎండీ గౌస్, నాగేశ్వరరావు, వెంకన్న బాబు, హుస్సేన్, నాగరాజు మచ్చా సూర్యం, భద్రం, కాంపాటి వెంకన్న, పి వాసు తదితరులు పాల్గొన్నారు

# సాయి మందిరంలో బాణోత్ మదన్ లాల్ పూజలు



**వైరా, కెరటం న్యూస్**

మున్సిపాలిటీ పరిధిలోని పదో వార్డు గండగలపాడు కాలవ గట్టు వద్ద ఉన్న శిరిడి సాయి మందిరంలో గురువారం వైరా మాజీ శాసనసభ్యులు బాణోత్ మదన్ లాల్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ నిర్వాహకుల ఆహ్వానం మేరకు షిరిడి సాయిబాబా ఆలయం కీ వచ్చిన బాణోత్ మదన్ లాల్ కు ఆలయ అర్చకుడు ప్రత్యేక పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం జరిగిన అన్నదాన కార్యక్రమంలో మదన్ లాల్ పాల్గొన్నారు, ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు

# కంటి వెలుగు పట్ల చిత్తశుద్ధితో పనిచేయాలి

## : జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ మాలతి

**నేలకొండపల్లి, కెరటం న్యూస్**



కంటి వెలుగు కార్యక్రమం పట్ల వైద్య సిబ్బంది చిత్తశుద్ధితో వ్యవహరించాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ మాలతి అన్నారు. గురువారం మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో ఏర్పాటుచేసిన కంటి వెలుగు కార్యక్రమాన్ని ఆమె ఆకస్మికంగా సందర్శించారు. ఆసుపత్రి పరిసరాలను కంటి వెలుగు కార్యక్రమం ఏర్పాట్లను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ శ్రావణ్ కుమార్, కంటి వెలుగు డాక్టర్ మణిబాబు, హెచ్ఈఓ వీరన్న, చంద్రశేఖర్, ఏఎన్ఎంలు, ఆశాలు పాల్గొన్నారు.

# మారాయి గూడెం మినీ మేడారం జాతర లో సమ్మక్క సారలమ్మ గద్దెలను దర్శించుకున్న మండల బి ఆర్ ఎస్ బృందం

**కెరటం న్యూస్ ఫిబ్రవరి 2 దుమ్ముగూడెం :**

దుమ్ముగూడెం గురువారం:మండలంలో ని మారాయి గూడెం గ్రామంలో జరుగుతున్న సమ్మక్క సారాలమ్మ మినీ మేడారం జాతర ను దుమ్ముగూడెం బి ఆర్ ఎస్ పార్టీ నాయకుల బృందం గురువారం అమ్మవాలను దర్శించుకుని మొక్కులు చెల్లించి అమ్మవారుల ఆశీర్వాదంలు తీసుకున్నారు ఈ సందర్భంగా పార్టీ మండల అధ్యక్షకార్యదర్సులు అన్నే సత్యనారాయణ మూర్తి మాట్లాడుతూ ఆదివాసి గిరిజనుల ఆరాధ్య దైవాలు పోరాట స్ఫూర్తిని తెగువను ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు అనంతరం జాతరలో భక్తులకు అందుతున్న సౌకర్యాలను ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా కణితి రాముడు పార్టీ



ఉపధ్యక్షులు తునికి కామేష్ .అపక వీర్రాజు రామచంద్రునిపేట సర్పంచ్ కల్లూరి అశ్వని.పార్టీ ప్రచారకమిటి అధ్యక్షులు దామెర్ల శ్రీనివాసరావు పార్టీ బిసి సెల్లఅధ్యక్షులు కొమ్ము రంజిత్ కుమార్ పార్టీ నాయకులు జిలకర గంగరాజు పిలకా నాగేందర్ రెడ్డి సాగి వర్మరాజు మడకం ప్రషాద్ తదితరులు పాల్గొన్నారు

# అంగన్వాడీ టీచర్ల ఆయాల సమస్యల పై ఫిబ్రవరి 6న చలో హైదరాబాద్



**కెరటం న్యూస్ ఫిబ్రవరి 2 దుమ్ముగూడెం :**
అంగన్వాడీ టీచర్లు ఆయాల సమస్యల పరిష్కారానికై ఫిబ్రవరి 6న హైదరాబాద్ ఇందిరాపార్కు వద్ద జరిగే అంగన్వాడీల మహాధర్నాను జయప్రదం చేయాలని అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ ఏఐటీయూసీ నాయకురాలు పాయం రత్నకుమారి సాధన పల్లి చిన్నారి పూనెం నరసమ్మ లు పిలుపునిచ్చారు గురువారం రేగుబల్లి లో జరిగిన అంగన్వాడీ టీచర్ల సమావేశంలో వారు పాల్గొని ప్రసంగించారు అంగన్వాడి టీచర్లను మినీ టీచర్లను హెల్పర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని కనీస వేతనం 26,000 ఇవ్వాలని రిటైర్మెంట్ బెనిఫిట్స్ టీచర్ కి రూపాయలు 10 లక్షలు హెల్పర్ కి రూపాయలు 5 లక్షలు ఇవ్వాలని అంగన్వాడీలకు వితంతు వృద్ధాప్య పెన్షన్లు కళ్యాణ లక్ష్మి వర్తింపచేయాలని డిమాండ్ చేశారు అనంతరం సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని దుమ్ముగూడెం ప్రాజెక్టు సిడిపిఓ సలోమికి అందించారు ఈ కార్య క్రమంలో చెల్లాయి పాప ఎస్ వేదాబాయి ఎస్ హేమలత పి లక్ష్మి డి వెంకటరత్నం ఎస్ లక్ష్మీదేవి గొంది లలిత సావిత్రి శ్రీదేవి నాగమణి ప్రభావతి పాల్గొన్నారు.

# జోరుగా మినీ మేడారం మహోత్సవం

**చర్ల, కెరటం న్యూస్**

చర్ల మండల పరిధిలో గల ఎదురుగుట్టల వద్ద సమ్మక్క సారాలమ్మ ల ఆలయం వద్ద గత రెండూ రోజుగా అమ్మవార్ల మినీ మేడారం మహోత్సవం జోరుగా కొనసాగుతుంది. ఈ మినీ మేడారం జాతర మహోత్సవం రెండూ సంత్సరాలకు ఒక సారి జరుగుతుందని మొత్తం మూడు రోజుల పాటు ఈ జాతర కొనసాగుతుందని ఆలయం పంతులు పూనం సమ్మయ్య తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గత రెండూ రోజులుగా సాగుతున్న అమ్మవార్ల జాతరకు భక్తులు దర్శనం కై అధిక సంఖ్యలో భద్రాచలం, దుమ్ముగూడెం, చర్ల,వెంకటాపురం, వాజేడు, ఏటూరునాగారం, సీజీ, ఇలా అనేక గ్రామలనుండీ పాల్గొ%శీ%టున్నారని ఈ మూడు రోజులపాటు జరిగే జాతర మహోత్సవం లో అమ్మవార్ల పై నమ్మకంతో



మొక్కుబడులుగా తలనీలాలు,మేకలు, కోళ్లు, కొబ్బరికాయలు,ఇలా అనేక రకాలుగా అమ్మవార్లకు మొక్కుబడులు చెల్లించుకొని భక్తులు తిరిగి ఇంటి ప్రయాణం కొనసాగిసు న్నారని ఆలయ పంతులు పూణేం సమ్మయ్య తెలిపారు. ఈ మూడు రోజులు పాటు జరిగే మినీ జాతర మహోత్సవంలో సమ్మక్క సారలమ్మ, పగిడెద్దరాజు, అడమరాజు, పిడగ రాజు, ధర్మరాజు, ఇలా స్వామి వార్ల అమ్మ వార్ల పేర్ల మీద మండే మేలుగులు కొలువులు తీస్తూ ఈ జాతర రంగ రంగ వైభవంగా మెల్ల తాళాలతో బాజా బజంత్రీలతో ముందుకు సాగడం జరుగుతుందని ఆలయం పంతులు పూనం సమ్మయ్య స్పష్టంగా వివరించారు.

# మారాయి గూడెం మినీ జాతరలో గద్దెలకు చేరిన సమ్మక్క తల్లి

**కెరటం న్యూస్ ఫిబ్రవరి 2 దుమ్ముగూడెం:**
చిన్న మేడారంగా పేరుగాంచిన దుమ్ముగూడెం మండలం మారుమూల మారాయి గూడెం గ్రామంలో వెలిసిన శ్రీ సమ్మక్క సారలమ్మల గత మూడు రోజుల నుండి చిన్న జాతర అత్యంత వైభవంగా జరుగుతుండగా జాతరలో ప్రధాన ఘట్టమైన సమ్మక్క తల్లి గద్దెలకు రాక గురువారం జరిగింది దేవర బాలలైన శాంతమ్మ అచ్చమ్మలు పూజారి ధర్మయలు గురువారం సాయంత్రం నాలుగు గంటల సమయంలో మేల తాళాలతో గ్రామస్తులు భక్తులు జాతర కమిటీ సభ్యులు వందలాది మంది కోలాహలంగా కన్న రాజు గుట్టకి వెళ్లి సమ్మక్క తల్లిని తోడుకొని గద్దెలకు తీసుకువచ్చి ఆసీనులను చేశారు దీంతో భక్తులు పూరకాలతో ఊగిపోయారు అనేకమంది భక్తులకు దేవర్లు పూని నృత్యాలు చేశారు ఈ సందర్భంగా డోలు దరువులతో గిరిజన నృత్యాలతో గద్దెల ప్రాంతం కోలాహలంగా సందడిగా మారింది సమ్మక్క



తల్లి రాకతో అనేకమంది భక్తులు గద్దెలకు చేరుకొని తమ మొక్కలను చెల్లించుకున్నారు గురువారం సమ్మక్క తల్లి గద్దెల మీదకు రాకతో అనేకమంది పలు రాజకీయ పార్టీల ప్రముఖులతో పాటు పక్క రాష్ట్రమైన చత్తీస్గఢ్ నుండి వందలాది మంది భక్తులు జాతర ప్రాంతానికి చేరుకుని అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు స్థానిక మారాయిగూడెం గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో జాతరకు వచ్చే భక్తులకు త్రాగునీటి ఏర్పాట్లు విద్యుత్తు లైట్లు ఏర్పాట్లు పారిశుధ్య ఏర్పాట్లు చేపట్టారు

# కెవిపిఎస్ ఆధ్వర్యంలో కేంద్ర బడ్జెట్ పత్రాల దగ్ధం

## దళిత వ్యతిరేక మనువాద మతోన్మాద బడ్జెట్
## కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి నందిపాటి మనోహర్

**ఖమ్మం, కెరటం న్యూస్**

కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ తిరోగమన బడ్జెట్ అని ఇది దళిత వ్యతిరేక మనువాద మతోన్మాద బడ్జెట్ అని కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి నందిపాటి మనోహర్ కేంద్ర ప్రభుత్వాన్ని విమర్శించారు. గురువారం కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కెవిపిఎస్) ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో స్థానిక పాత బస్టాండ్ ఎదుట మనువాద మతోన్మాద దళిత వ్యతిరేక కేంద్ర బడ్జెట్ పత్రాలను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా మనోహర్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ లో ఆర్థిక శాఖ మంత్రివర్యులు శ్రీమతి నిర్మలా సీతారామన్ 10 శాతం సైజ్ పెంచినట్లు చూపించిన బడ్జెట్ లో




సామాజిక న్యాయ సాధికారత దళితుల కోసం కేటాయించిన గత బడ్జెట్ కన్న తక్కువ కేటాయించిన ఘనత నేటి మనువాద మతోన్మాదులకే దక్కుతుందని గత సంవత్సరం 1819.52 కోట్ల రూపాయలు కేటాయిస్తే ఈ సంవత్సరం కేవలం 976.86 కోట్ల రూపాయలు కేటాయించటం సిగ్గుచేటని వారు విమర్శించారు. ఇది దళితుల అభివృద్ధికి వ్యతిరేక బడ్జెట్ అని ఇది మనువాద మతోన్మాదుల బడ్జెట్ అని వారు దుయ్యబట్టారు. ఈ ఆర్థిక సంవత్సరంలో స్కాలర్ షిఫ్ లకు కోత పెట్టడం దుర్మార్గమన్నారు. ఉపాధి పనుల కోసం 89 వేల కోట్ల నుండి 60 వేల కోట్ల రూపాయలకు తగ్గించి ఉపాధి హామీ చట్టమే లేకుండా బీజేపీ పాలకులు కుట్రలు చేస్తున్నారని, ఆహార భద్రతకు కూడా నిధులు తగ్గించి దళితులను, గ్రామీణ పేదలను తీవ్ర అన్యాయం గురి చేస్తున్న ఈ మనువాద మతోన్మాదుల బడ్జెట్ ను కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కెవిపిఎస్) జిల్లా కమిటీ తీవ్రంగా వ్యతిరేకిస్తుందని, రానున్న కాలంలో మతోన్మాద బీజేపీకి వ్యతిరేకంగా పెద్దయెత్తున ఉద్యమించనున్నట్లు వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా సహాయ కార్యదర్శి బొట్ల సాగర్, చర్మకారుల సంఘం, కెవిపిఎస్ నగర నాయకులు సూరారపు బాలరాజు, గుద్దేటి వెంకయ్య, దోసపాటి నాగరాజు, ఉపేందర్, నాని, భద్రం తదితరులు పాల్గొన్నారు.

# ఎయిడ్స్ వ్యాధిపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**కెరటం న్యూస్ ఫిబ్రవరి 2 దుమ్ముగూడెం :**

మండల పరిధి తూరిబాక గ్రామంలో గురువారం చైల్డ్ ఫండ్ ఇండియా లింకు వర్కర్ స్కీం వారి ఆధ్వర్యంలో ఎయిడ్స్ క్షయ సుఖ వ్యాధులపై అవగాహన సదస్సు నిర్వహించారు ఈ అవగాహన సదస్సును ఉద్దేశించి సంస్థ సూపర్వైజర్ టీ మధుబాబు మాట్లాడుతూ హెచ్ఐవి అంటూ వ్యాధి కాదని అంటించుకునే వ్యాధిని ఈ వ్యాధిపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పిలుపునిచ్చారు ఎయిడ్స్ నాలుగు విధాలుగా సోకుతుందని సురక్షితం కానీ లైంగిక సంబంధం వల్ల రక్త మార్పిడి వల్ల కలుషిత సూది ఇంజక్షన్ వల్ల ఎయిడ్స్ సోకిన తల్లి నుండి జన్మించిన బిడ్డకు ఈ ఎయిడ్స్ సోకే అవకాశాలు ఉన్నట్లు తెలిపారు 18 ఏళ్ళ నిండిన ప్రతి యువతీ యువకులు సమీప ప్రభుత్వ ఆసుపత్రులలో హెచ్ఐవి టెస్టులు చేయించుకోవాలని సూచించారు ఈ కార్యక్రమంలో తూరి బాక గ్రామపంచాయతీ ఉపసర్పంచ్ బి.సత్యనారాయణ కార్యదర్శి రవికుమార్ లింక్ వర్కర్లు జరీనా హీరం అంగన్వాడీ టీచర్లు విజయనిర్మల వనజాక్షి సరళ వీరా కుమారి గ్రామస్తులు పాల్గొన్నారు



## ప్రజా సమస్యలు వెలికితీసి పరిష్కరింపజేయడంలో

# మీడియా పాత్ర మరువలేనిది

### టీయూడబ్ల్యూజే జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ




**ఖమ్మం ప్రతినిధి, ఫిబ్రవరి 2, కెరటం న్యూస్**

ప్రజా సమస్యలు వెలికితీసి అధికారులు, ప్రజాప్రతినిధుల చేత పరిష్కరింపజేయడంలో మీడియా పాత్ర మరువలేనిదని తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్(టీయూడబ్ల్యూజే) జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ అన్నారు. గురువారం ఖమ్మం ప్రెస్ క్లబ్‌లో 'ఐవి 34 న్యూస్ చానల్'కు చెందిన క్యాలెండర్‌ను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ మాట్లాడుతూ... గతంలో మీడియా ద్వారా ప్రపంచంలో అనేక గణనీయమైన మార్పులు చోటుచేసుకున్నాయని తెలిపారు. యావత్ ప్రపంచ దేశాలు తక్షణ సమాచారంతో అప్రమత్తంగా ఉంటున్నాయని అది మీడియా ద్వారానే సాధ్యమన్నారు. నేడు చేతిలో ఇమిడి ఉన్న సెల్ ఫోన్ ద్వారా అనేక వార్తలు మీడియా ద్వారా నిమిషాల వ్యాధిలోని తెలుసుకోగలు గుతున్నామని గుర్తు చేశారు. ప్రజా సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వాలను, అధికారులను అప్రమత్తం చేసేందుకు మీడియా పాత్ర ఎంతో గొప్పదని, ఇంకా సమూలమైన మార్పులు తీసుకురావాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని తెలిపారు. పత్రికలు తెరచి చూసే సమయం లేని ఈ రోజుల్లో డిజిటల్ వ్యవస్థ అవసరం ఉందని ఈ దిశగా పత్రికా రంగం అడుగులు వేయాలని పేర్కొ న్నారు. టీయూడబ్ల్యూజే(టీజేఎఫ్) జిల్లా ప్రధాన కార్యదర్శి చిర్రా రవి మాట్లాడుతూ.. ప్రజాక్షేత్రం లో ప్రజలు ఎదుర్కొంటున్న మౌలిక సమస్యలను అధికారులు పాలకుల దృష్టికి తీసుకురావడంలో మీడియా ఎంతో కాలంగా చాలా కీలక పాత్ర పోషిస్తున్నాయని తెలిపారు. అనంతరం 'ఐవి 34 న్యూస్ చానల్' ఖమ్మం జిల్లా బ్యూరో చీఫ్ వేర్పుల నాగేశ్వరావు, మేడ్చల్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ పల్నాటి శివకుమార్ "ఐవి 34 న్యూస్ ఛానల్" క్యాలెండర్లను టీయూడబ్ల్యూజే యూనియన్ జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ, ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుద్దేటి రమేష్ బాబు, ప్రధానకార్యదర్శి కొరకొ ప్పుల రాంబాబు, కోశాధికారి బిక్కి గోపి, ఉపాధ్యక్షులు ముత్యాల కోటేశ్వరావు, యూనియన్ నాయకుల చేతుల మీదుగా ఆవిష్కరింపజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు టిఎస్ చక్రవర్తి, ఉత్కంఠం శ్రీనివాస్, నగర కమిటీ ప్రధాన కార్యదర్శి అమరవరపు కోటేశ్వరావు, జీవన్ రెడ్డి, రోశిరెడ్డి, పి. పానకాలరావు, తోట గణేష్, బచ్చలకూరి వెంకటేష్, జి. కుమార్, బండి కుమార్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

### ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ సిఫార్సుతో మంజూరైన

## సీఎం సహాయ నిధి చెక్కుల పంపిణీ



**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**

ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్సీ, ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తాతా మధుసూదన్ సిఫార్సుతో ముఖ్యమంత్రి కేసీఆర్ గారు మంజూరు చేసిన రూ. 22,16,800 విలువ చేసే వివిధ సీఎం సహాయనిధి (సీఎం ఆర్ఎఫ్) చెక్కులను స్వయంగా లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గౌరవ ముఖ్యమంత్రి కేసీఆర్ గారు తెలంగాణ రాష్ట్రంలోని ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలను అందించేందుకు కంకణ బుద్ధులుగా పనిచేస్తున్నారని, కేంద్ర ప్రభుత్వం ఎటువంటి సహాయ సహకారాలు అందించకుండా 33 జిల్లాలకు ఒక మెడికల్ కాలేజ్ చొప్పున గౌరవ ముఖ్యమంత్రి కేసీఆర్ గారు రాష్ట్ర ప్రభుత్వ పూర్తి బడ్జెట్ తో మెడికల్ కాలేజీ ల ఏర్పాటు చేశారని తెలిపారు. ప్రతి నియోజకవర్గంలో వంద పడకల ప్రభుత్వాసుపత్రి అందుబాటులోకి తెచ్చే విధంగా ముఖ్యమంత్రి కేసీఆర్ గారు వైద్య సేవలకు పెద్దపీట వేశారని తెలిపారు. వివిధ కారణాల రీత్యా ప్రైవేటు ఆసుపత్రిలో వైద్యం పొందన నిరుపేదలకు ముఖ్యమంత్రి కేసీఆర్ గారు పెద్ద మనసుతో సీఎం సహాయ నిధి ద్వారా ఆదుకుంటున్నారని తెలియజేశారు. ముఖ్యమంత్రి కేసీఆర్ గారి సారథ్యంలో నేడు తన సిఫార్సుతో వివిధ వైద్య సేవలు పొంది ఇబ్బందుల్లో ఉన్న వివిధ లబ్ధిదారులకు అక్షరాల రూ. 22,16,800 అందించడం తనకెంతో తృప్తినిచ్చిందని తెలియపరిచారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి చైర్మన్ కూరాకుల నాగభూషణం, రైతు సమన్వ య అధ్యక్షులు నల్లమల్ల వెంకటేశ్వర్లు, జిల్లా యువజన అధ్యక్షులు చింత నిప్పు కృష్ణ చైతన్య, కార్పొరేటర్ కమర్తపు మురళి, మాజీ జిల్లా గ్రంధాలయ చైర్మన్ ఖమార్, ముత్యాల వెంకట అప్పారావు, ఫ్రిండి పోలు సొసైటీ చైర్మన్ రాజ్ కుమార్ మరియు తదితరులు పాల్గొన్నారు.

# నిరుద్యోగ యువతకు ప్రాధాన్యత లేని కేంద్ర బడ్జెట్‌ని తిరస్కరించండి

**-బీజేపీ రెండు కోట్ల ఉద్యోగాల కల్పన భూటకమే**

**-నిరుద్యోగ యువత తో బీజేపీ, మోడీ ని గద్దె దించుతాం**

**-డి.వై.యఫ్.ఐ రాష్ట్ర అధ్యక్షుడు కోట.రమేష్ హెచ్చరిక**

**-ఖమ్మంలో డి.వై.యఫ్.ఐ ఆధ్వర్యంలో కేంద్ర బడ్జెట్ ని తిరస్కరిస్తూ ప్రతుల దహనం**




ఖమ్మం.ఫిబ్రవరి 02, కెరటం న్యూస్

మోదీ ప్రభుత్వ చివరి పూర్తి బడ్జెట్‌ను ఆర్థికశాఖ మంత్రి నిర్మలా సీతారామన్ లోక్‌సభలో ప్రవేశపెట్టిన బడ్జెట్ లో నిరుద్యోగ యువతకు అసలు ప్రాధాన్యత లేదని,బీజేపీ ఏటా రెండు కోట్ల ఉద్యోగాల కల్పన పూర్తి భూటకమే అన్ని నిరుద్యోగ యువత మోడీని గద్దె దించుతారని పూర్తిగా విస్మరించిందని డివైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షుడు కోట రమేష్ హెచ్చరించారు. నిరుద్యోగులకు,యువతకు ప్రాధాన్యత లేని కేంద్ర బడ్జెట్ ని తిరస్కరించాలని డి.వై.యఫ్.ఐ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో స్థానిక యన్.యస్.పి క్యాంప్ రోడ్డుపై కేంద్ర బడ్జెట్ ప్రతులను దహనం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ ఆర్థిక శాఖ మంత్రి చేసిన ప్రసంగం మొత్తంలో దేశం ఎదుర్కొంటున్న కీలక సమస్యలపై చాలా తక్కువ ప్రాధాన్యత ఇవ్వబడినట్లు మనకు కనిపిస్తుంది. ఈ సమస్యలలో నిరుద్యోగం, ధరల పెరుగుదల, వ్యవసాయ సంక్షోభం అనేకం ఉన్నాయి. మొత్తం బడ్జెట్ ప్రసంగంలో నిరుద్యోగం అనే పదాన్ని ఒక్కసారి కూడా ప్రస్తావించలేదని తెలిపారు. ఎంఎస్ ఎంఈల వంటి రంగాలలో ఎక్కువ డబ్బు పెట్టుబడి పెట్టడం ద్వారా ఉపాధి అవకాశాలు లభిస్తాయని ప్రసంగంలో పేర్కొన్నప్పటికీ, గతంలో మోడీ ప్రభుత్వం చేసిన నెరవేర్చని వాగ్దానాల రికార్డును పరిశీలిస్తే అలాంటి వాదనలు ఖాళీ ప్రకటనలు మాత్రమే అన్ని నిరుద్యోగం వంటి దేశంలోని యువత ఎదుర్కొంటున్న సమస్యలపై దృష్టి సారించకుండా బడ్జెట్ ద్వారా ప్రకటించబడలేదని,33 శాతం తగ్గించడంతో ఉపాధిహమీ పథకంపై ప్రత్యక్ష దాడి మరియు ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేయడానికి మోడీ ప్రభుత్వం తన బాటలో కొనసాగుతోందనడానికి సంకేతం. ఉపాధి హామీ పథకాన్ని పట్టణ ప్రాంతాలకు కూడా విస్తరించాలని దేశంలోని యువత డిమాండ్ చేస్తున్న తరుణంలో ప్రభుత్వం అందుకు విరుద్ధంగా వ్యవహరిస్తోందని తెలిపారు.దేశంలోని విద్యార్థులకు నాణ్యమైన ఉద్యోగావకాశాలు కల్పించేందుకు నాణ్యమైన సార్వత్రిక విద్యను అందించాలి. గత సంవత్సరాల్లో, విద్యపై బడ్జెట్ కేటాయింపులు ఆశించిన దానికంటే తక్కువగానే కొనసాగుతున్నాయి. డిజిటల్ మరియు ఆన్‌లైన్ అభ్యాసాన్ని అందించడానికి వారు అనేక పథకాలను తీసుకురావడానికి ప్రయత్నిస్తున్నారు, డిజిటల్ విభజన యొక్క సంక్షోభాన్ని ఎదుర్కోవడానికి ఎటువంటి ప్రణాళిక రూపొందించబడలేదు లేదా ప్రకటించబడలేదు.డిజిటల్ విభజనతో వ్యవహరించకుండా ఇప్పటికే ప్రకటించిన ప్రాజెక్టుల అమలు దాదాపు అసాధ్యం.పరోక్ష పన్నుల ద్వారా వచ్చే ఆదాయంలో తగ్గింపు ప్రత్యక్ష పన్నుల కంటే చాలా తక్కువ. అంటే పన్నుల నుండి వచ్చే రాబడి నిర్మాణం పరోక్ష పన్నుల దిశల మరింత ఊపందుకుందని అన్నాడు.ప్రత్యక్ష పన్నులు కార్పొరేషన్లు, వ్యాపారాలు మరియు ఇతర సంస్థల నుండి లేదా పన్ను విధించదగిన పరిమితి కంటే ఎక్కువ ఆదాయాన్ని ఆర్జించే వ్యక్తుల నుండి వస్తాయని తెలిపాడు. పేద వర్గాలతో సహా మొత్తం జనాభాపై పరోక్ష పన్ను పడుతోందని,అందువల్ల, పరోక్ష పన్నులలో ఎక్కువ భాగం ఉండటం అనుకూలమైనది కాదని,దేశంలోని 10శాతం సంపన్నులు సంక్షిప్తంగా, బడ్జెట్ ప్రసంగంలో ఆర్థిక శాఖ మంత్రి దేశం కోసం 'అమృత్ కాల్' గురించి మాట్లాడుతున్నప్పటికీ, ఈ కాలం ఎవరికి ప్రయోజనకరంగా ఉంటుందని మనం అడగవలసి వస్తుంది? అన్ని ఆయన ప్రశించాడు. దేశంలోని సామాన్య ప్రజల ప్రాథమిక సమస్యలైన నిరుద్యోగం,ధరల పెరుగునరేంద్ర మోదీ ప్రభుత్వ పాలనలో అత్యధికంగా లబ్ది పొందిన సమూహంలో ఒకరైన దేశంలోని బిలియనీర్లు మరియు మిలియనీర్లకు ఇది 'అమృతం' కాబోతోందని స్పష్టమవుతోంది.ఈ బడ్జెట్ ద్వారా ప్రభుత్వం ఆడిన జిమ్మిక్కులను అర్థం చేసుకోవాలని మరియు దేశంలోని పేదలను మరింత పేదలుగా మార్చే మోడీ ప్రభుత్వ విధానాలను ప్రశ్నించాలని డివైఎఫ్ఐ యువతకు పిలుపునిస్తుందని ఆయన అన్నారు.మొత్తం బడ్జెట్ లో నిరుద్యోగ యువతకు అసలు ప్రాధాన్యత లేదని, క్రీడల అభివృద్ధికి, స్కిల్ డెవలప్మెంట్ కి నిధులు కేటాయించకపోవడం దారుణమని, బీజేపీ మోడీ హామీ ఇచ్చిన ఏటా రెండు కోట్ల ఉద్యోగాల కల్పన భూటకమే అన్ని వచ్చే ఎన్నికలలో నిరుద్యోగ యువత బీజేపీ, మోడీని గద్దె దించడం ఖాయమని ఆయన హెచ్చరించారు.

